E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com



మండే ఎండ.. విపరీతంగా ఉక్కపోత » 3లో


(తేదీ) 08-06-2025 (వారం) ఆదివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com

# నేడు రాష్ట్ర కేబినెట్ విస్తరణ..



# ముగ్గురా? నలుగురా?













- నేడు రాష్ట్ర కేబినెట్ విస్తరణ.. మధ్యాహ్నం 12:15 గంటలకు ముహూర్తం
- వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్‌కు మంత్రి పదవులు ఖరారు
- అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లిలో ఒకరికి అవకాశం.. అడ్లూరివైపే అధిష్టానం మొగ్గు
- రెడ్లకు చాన్స్ ఇస్తే సుదర్శన్‌రెడ్డికే పదవి.. విస్తరణపై శనివారమంతా ఉత్కంఠ
- ముఖ్యమంత్రిని కలిసిన మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు.. అందుబాటులో ఉండాలని సూచించిన రేవంత్‌రెడ్డి

ఈ-కబురు హైదరాబాద్: ఎట్టకేలకు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆరు బెర్తులకు గాను మూడు లేదా నాలుగు బెర్తులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త మంత్రులు ఆదివారం మధ్యాహ్నం 12:15 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. కొత్త మంత్రులుగా వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్), గడ్డం వివేక్ (చెన్నూరు) పేర్లు ఖరారయ్యాయి.

మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లేదా కవ్వంపల్లి సత్యనారాయణకు అవకాశం లభించవచ్చని సమాచారం. అడ్లూరివైపే పార్టీ పెద్దలు మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది. రెడ్డి సామాజికవర్గానికి ఈసారి విస్తరణలో అవకాశం లేదనే చర్చ జరుగుతోంది. ఒకవేళ లభిస్తే మాత్రం నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ నేత పి.సుదర్శన్ రెడ్డికే ఎక్కువ అవకాశాలున్నాయి. కొత్త మంత్రులతో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించనున్నారు.

**రోజంతా ఉత్కంఠ**

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశం శనివారం రోజంతా చర్చనీయాంశమైంది. ఆదివారం ఉదయమే విస్తరణ ఉంటుందని, కాదుకాదు మధ్యాహ్నం అంటూ విస్తృతంగా ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, విస్తరణపై ఏఐసీసీ కానీ, టీపీసీసీ కానీ శనివారం అర్ధరాత్రి వరకు ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శనివారం ఢిల్లీలోనే ఉన్నారు. అర్ధరాత్రి తర్వాత హైదరాబాద్‌కు చేరుకుంటారని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఆదివారం ఉదయం శిల్పకళావేదికలో జరిగే హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఆ కార్యక్రమం మినహా మరో కార్యక్రమం గవర్నర్ షెడ్యూల్‌లో లేదని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి కూడా హాజరు కానున్నారు. దీంతో ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌లో మధ్యాహ్నం తర్వాత కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందనే ప్రచారం జరిగింది. కానీ, సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ)కి కానీ, రాజ్‌భవన్‌కు కానీ ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్ల కోసం ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో అసలు విస్తరణ ఉంటుందా? ఉండదా? ఉంటే ఎన్ని బెర్తులు భర్తీ చేస్తారన్న దానిపై ఉత్కంఠ వీడలేదు. శనివారం అర్ధరాత్రి ఈ అంశంపై స్పష్టత వచ్చింది. మంత్రివర్గ విస్తరణకు ఏర్పాట్లు చేయాలని జీఏడీ నుంచి గవర్నర్ కార్యాలయానికి సమాచారం అందించారు. దీంతో నేటి మంత్రివర్గ విస్తరణ కార్యక్రమానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

తరువాయి 2లో

సబలెంకాకు షాక్.. ఫ్రెంచ్ ఓపెన్ మహిళా విజేతగా కోకో గాఫ్ » 6లో




రెట్ల కోతతో సూచీలు రయ్.. రయ్.. » 4లో



సూర్య చేయాల్సిన క్రేజీ సినిమా ఇక లేనట్లేనా? » 5లో



పాత గుర్తులను చెరిపేస్తున్న సమంత.. మైఎంసీ టాటూ మాయం! » 5లో



# గ్రీన్ పవర్'దే భవిష్యత్తు



- – గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఇప్పటికే రూ.లక్ష కోట్ల పెట్టుబడి కి ఎంఓయూ లు
- – 2030 నాటికి 200 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం
- -డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తి పెంచాలి
- – డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పిన్నాపురంలో గ్రీన్ కో ఇంటెగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టును సందర్శించిన డి.సిఎం భట్టి

ఈ కబురు: భవిష్యత్తు అంతా గ్రీన్ పవర్ దే, ఆ మేరకు తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యరంగంగా గుర్తించి, ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రామంలో గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం ఆయన స్థానికంగా మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తి కి సంబంధించి లక్ష కోట్ల రూపాయలు విలువైన ఎంఓయూ లు జరిగాయన్నారు. తెలంగాణ రాష్ట్రం 20 25 న్యూ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది, 2029 - 30 నాటికి తెలంగాణ రాష్ట్రంలో 200 మెగా వాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలను అన్వేషిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిగులు విద్యుత్ దిశగా ముందుకు పోతుందని తెలిపారు. ఈ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అవసరం, ఉత్పత్తి పెరగాలంటే విద్యుత్తు సరఫరా పుష్కలంగా ఉండాలి, ఉత్పత్తులు పెరిగితే ఉపాధితో పాటు రాష్ట్ర జీడీపీ పెరుగుతుంది ఇదంతా ఒక చక్రంలా తిరుగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు.

తరువాయి 2లో

## కాళేశ్వరం వివాదంలోకి నన్ను లాగుతున్నారు: మంత్రి తుమ్మల



కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

ఈ కబురు,హైదరాబాద్: కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు.


» 2లో

## చైనా ప్రతినిధులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సలహాదారుల మధ్య సోమవారం లండన్‌లో వాణిజ్య చర్చలు జరగనున్నాయి.



» 2లో

## అబద్ధాలను పటాపంచలు చేస్తాం: హరీశ్‌రావు



- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న హరీశ్‌రావు
- కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో హరీశ్‌రావు
- అది ఒక ఇంజనీరింగ్ అద్భుతం.. ప్రతికూల పరిస్థితుల్లో కల్పతరువు
- విచారణ కమిషన్ ఎదుట నిజాలు చెప్పి దుష్ప్రచారాన్ని తిప్పికొడతాం
- ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతాం.. సీఎం దుర్మార్గ విధానంతో రాజ్యమేలుతున్నాడు: కేటీఆర్

ఈ కబురు, హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో బీఆర్ఎస్‌కు మంచిపేరు రావడంతోపాటు లబ్ధి జరుగుతుందనే దురుద్దేశంతో నాడు ప్రతిపక్షంలో, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ బురద జల్లుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. 'గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను నిజమని నిరూపించేందుకు కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక ఇంజనీరింగ్ అద్భుతం. తెలంగాణ జీవధార. ప్రతికూల పరిస్థితుల్లో తెలంగాణకు కల్పతరువు. అలాంటి ప్రాజెక్టును రీఇంజనీరింగ్‌ను చేయడంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రజలకు నిజాలు వివరిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ ముందుకు వెళ్లి నిజాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న అబద్ధాలను పటాపంచలు చేస్తాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ నాయకత్వం బెదరదు.

తరువాయి 2లో

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం.. మేడిగడ్డ బ్యారేజ్‌లో



ఈ కబురు:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గోదావరి నదిలో ఆరుగురు యువకులు గల్లంతయ్యారు. గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయ్యారు.

» 2లో



## త్యాగానికి ప్రతీక బక్రీద్: సీఎం

ఈ కబురు,హైదరాబాద్: జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా.. దేవునిపై విశ్వాసంతో జీవించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని

» 2లో

## యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోంది: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



తరువాయి 3లో

## 'ది అమెరికా పార్టీ'.. ఎలాన్ మస్క్ కొత్త పార్టీ పేరు ఇదేనా?



తరువాయి 3లో

## పెరిగిన కరోనా కేసులు.. ఐదు వేలు దాటిన యాక్టివ్ కేసుల సంఖ్య



తరువాయి 3లో

మొదటి పేజీ తరువాయి

## త్యాగానికి ప్రతీక బక్రీద్:సీఎం



ఈ కబురు,హైదరాబాద్: జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా.. దేవునిపై విశ్వాసంతో జీవించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచి పెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని ఈ పండుగ చాటి చెపుతోందని అభిప్రాయపడ్డారు. బక్రీద్ త్యాగానికి ప్రతీక అని.. దాని ద్వారా శాంతి, సామరస్యం, సహకారం, కరుణ, ఐక్యత సమాజంలో నెలకొనాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## కాళేశ్వరం వివాదంలోకి నన్ను లాగుతున్నారు: మంత్రి తుమ్మల



ఈ కబురు,హైదరాబాద్: కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు.

హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి? ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్తాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసింది."అని తుమ్మల స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

# నేడు రాష్ట్ర కేబినెట్ విస్తరణ.. ముగ్గురా? నలుగురా?




మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లేదా కవ్వంపల్లి సత్యనారాయణకు అవకాశం లభించవచ్చని సమాచారం. అడ్లూరివైపే పార్టీ పెద్దలు మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది. రెడ్డి సామాజికవర్గానికి ఈసారి విస్తరణలో అవకాశం లేదనే చర్చ జరుగుతోంది. ఒకవేళ లభిస్తే మాత్రం నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ నేత పి.సుదర్శన్ రెడ్డికే ఎక్కువ అవకాశాలున్నాయి. కొత్త మంత్రులతో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించనున్నారు.

రోజంతా ఉత్కంఠ

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశం శనివారం రోజంతా చర్చనీయాంశమైంది. ఆదివారం ఉదయమే విస్తరణ ఉంటుందని, కాదుకాదు మధ్యాహ్నం అంటూ విస్తృతంగా ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, విస్తరణపై ఏఐసీసీ కానీ, టీపీసీసీ కానీ శనివారం అర్ధరాత్రి వరకు ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శనివారం ఢిల్లీలోనే ఉన్నారు. అర్ధరాత్రి తర్వాత హైదరాబాద్‌కు చేరుకుంటారని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఆదివారం ఉదయం శిల్పకళావేదికలో జరిగే హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఆ కార్యక్రమం మినహా మరో కార్యక్రమం గవర్నర్ షెడ్యూల్‌లో లేదని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి కూడా హాజరు కానున్నారు. దీంతో ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌లో మధ్యాహ్నం తర్వాత కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందనే ప్రచారం జరిగింది.

కానీ, సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ)కి కానీ, రాజ్‌భవన్‌కు కానీ ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్ల కోసం ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో అసలు విస్తరణ ఉంటుందా? ఉండదా? ఉంటే ఎన్ని బెర్తులు భర్తీ చేస్తారన్న దానిపై ఉత్కంఠ వీడలేదు. శనివారం అర్ధరాత్రి ఈ అంశంపై స్పష్టత వచ్చింది. మంత్రివర్గ విస్తరణకు ఏర్పాట్లు చేయాలని జీఏడీ నుంచి గవర్నర్ కార్యాలయానికి సమాచారం అందించారు. దీంతో నేటి మంత్రివర్గ విస్తరణ కార్యక్రమానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

అందుబాటులో ఉండండి

కేబినెట్ విస్తరణపై ఊహాగానాలు రేగిన నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామేలు, కాలె యాదయ్య, వేముల వీరేశంలు సీఎం రేవంత్‌ను కలిసి తమ సామాజిక వర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఇందుకు స్పందించిన రేవంత్.. కేబినెట్ విస్తరణ ఎప్పుడైనా జరగొచ్చని, ఆదివారం ఐదుగురు హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండాలని సూచించారు. మరోవైపు అధిష్టానానికి తాను ప్రతిపాదనలు మాత్రమే పంపగలనని, తుది నిర్ణయం ఢిల్లీ పెద్దలదేనని ఆ ఎమ్మెల్యేలతో సీఎం చెప్పినట్టు సమాచారం.

మొదటి పేజీ తరువాయి

# గ్రీన్ పవర్'దే భవిష్యత్తు



ఈ నేపథ్యంలో ప్రపంచం మొత్తం గ్రీన్ పవర్ వైపు పరుగులు పెడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని దేశాలు సోలార్ తో పాటు విండ్, థర్మల్, అప్పుడు స్టోరేజ్, ఫ్లోటింగ్ సోలార్, హైడ్రోజన్ పవర్ వంటి మార్గాల ద్వారా విద్యుత్పత్తిని ప్రోత్సహిస్తూ ముందుకు పోతున్నామన్నారు. పగలు సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ ను స్టోరేజీ చేసుకొని, రాత్రివేళ స్టోరేజ్ ద్వారా పీక్ అవర్స్ లో విద్యుత్తు ఉత్పత్తి చేయడం విదేశాలకు సరఫరా చేస్తున్న గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టును కంపెనీ యాజమాన్యం ఆహ్వానం మేరకు గ్రీన్ పవర్ ఉత్పత్తి పరిశీలనకు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రామానికి వచ్చినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రీన్ కో పవర్ కంపెనీ అనుకున్న సమయానికి విద్యుత్తు ఉత్పత్తిని ప్రారంభించడం అభినందించదగిన విషయం అన్నారు. వారు 4వేల ఎకరాల విస్తీర్ణంలో ఒకే చోట సోలార్, విండ్, పంపుడ్ స్టోరేజీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం ప్రపంచంలోనే మొదటిసారి అని తెలిపారు. గ్రీన్ కో కంపెనీ సోలార్ ద్వారా నాలుగు వేల మెగావాట్లు, విండ్ పవర్ ద్వారా వేయి మెగావాట్లు, పంప్డ్ స్టోరేజీ ద్వారా 1,680 మెగావాట్లు మొత్తంగా ఒకే చోట 6,680 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి అభినందించదగిన విషయం అన్నారు. దేశంలో భవిష్యత్తులో గ్రీన్ కో వంటి ప్రాజెక్టులు పెద్ద ఎత్తున రావాల్సిన అవసరం ఉందని అన్నారు.గ్రీన్ కో పవర్ ప్రాజెక్టును సందర్శించిన డిప్యూటీ సీఎం గ్రీన్ కో పవర్ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా భాగంగా డిప్యూటీ సీఎం ప్రాజెక్ట్ సైట్‌పై హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. క్లోజ్డ్‌లూప్ పంప్డ్ స్టోరేజ్ సిస్టమ్‌కు సంబంధించిన ఎగువన మరియు కింది రిజర్వాయర్లు, పవర్‌హౌస్ కాంప్లెక్స్, ఆధునిక సబ్ స్టేషన్ వంటి కీలక మౌలిక సదుపాయాలను పరిశీలించారు. గ్రీన్‌కో సంస్థకు చెందిన ఇంజినీర్లు మరియు నిర్వహణ బృందంతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి, ఈ ప్రాజెక్టులో సోలార్ పవర్, విండ్ పవర్ మరియు రోజుకు రెండు సార్లు నాలుగు గంటల నిల్వ సామర్థ్యంతో కూడిన 1,680 మెగావాట్ల హైడ్రో పవర్ నిల్వ వ్యవస్థ కలిపి నిర్వహిస్తున్న విధానాన్ని డిప్యూటీ సీఎం తన అధికార బృందంతో కలిసి పర్యటించారు. డిప్యూటీ సీఎం వెంట ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, జెన్ కో సిఎండి హరీశ్, దేవరకద్ర నియోజకవర్గం ఎంఎల్ ఎ మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎంఎల్ ఎ మేఘా రెడ్డి తదితరులు పాల్గొ

మొదటి పేజీ తరువాయి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం. ఆరుగురు యువకులు గల్లంతు



ఈ కబురు: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గోదావరి నదిలో ఆరుగురు యువకులు గల్లంతయ్యారు. గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయ్యారు. ఇందులో ఇద్దరు యువకులు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నీటిలో తప్పిపోయిన నలుగురు యువకుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. నీటిలో గల్లంతైన యువకులను మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి, కొర్లకుంట గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగురు, కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు.

శనివారం (జూన్ 7) సాయంత్రం గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నదిలో యువకులు గల్లంతు అయినట్లు స్థానికులు వెల్లడించారు. నలుగురు యువకులు నీటిలో గల్లంతు కావడంతో అంబటిపల్లిలో గ్రామంలో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. బాధిత యువకుల తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మొదటి పేజీ తరువాయి

# అబద్ధాలను పటాపంచలు చేస్తాం: హరీశ్‌రావు



**కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న హరీశ్‌రావు**

**కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో హరీశ్‌రావు**

**అది ఒక ఇంజనీరింగ్ అద్భుతం.. ప్రతికూల పరిస్థితుల్లో కల్పతరువు**

**విచారణ కమిషన్ ఎదుట నిజాలు చెప్పి దుష్ప్రచారాన్ని తిప్పికొడతాం**

**ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతాం.. సీఎం దుర్మార్గ విధానంతో రాజ్యమేలుతున్నాడు: కేటీఆర్**

ఈ కబురు, హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో బీఆర్‌ఎస్‌కు మంచిపేరు రావడంతోపాటు లబ్ధి జరుగుతుందనే దురుద్దేశంతో నాడు ప్రతిపక్షంలో, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ బురద జల్లుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. 'గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను నిజమని నిరూపించేందుకు కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేస్తోంది.

కాళేశ్వరం ప్రాజెక్టు ఒక ఇంజనీరింగ్ అద్భుతం. తెలంగాణ జీవధార. ప్రతికూల పరిస్థితుల్లో తెలంగాణకు కల్పతరువు. అలాంటి ప్రాజెక్టును రీఇంజనీరింగ్‌ను చేయడంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రజలకు నిజాలు వివరిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ ముందుకు వెళ్లి నిజాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న అబద్ధాలను పటాపంచలు చేస్తాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్‌ఎస్ నాయకత్వం బెదరదు.

ప్రభుత్వం భేషజాలకు పోకుండా మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతులు చేసి సాగునీటిని అందించాలి. లేనిపక్షంలో ప్రజాఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతాం'అని హరీశ్‌రావు హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం-వాస్తవాలు అనే అంశంపై హరీశ్‌రావు సోమవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు సహా పార్టీ ముఖ్యనేతలు హాజరైన ఈ సమావేశంలో సుమారు గంటన్నరపాటు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పూర్వాపరాలను వివరించారు.

సీఎం, మంత్రులది దుష్ప్రచారం..

'మేడిగడ్డ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలపైనే కాంగ్రెస్ దృష్టి పెట్టింది. కాళేశ్వరం కుప్పకూలిందంటూ దుష్ప్రచారం చేస్తున్న వారు ఈ ప్రాజెక్టు అనేక రిజర్వాయర్లు, బ్యారేజీలు, కాలువలు, పంప్‌హౌస్‌ల సమాహారమని గుర్తించాలి. కానీ ఈ అంశాన్ని విస్మరించి ప్రాజెక్టు వ్యయం పెంపు, ఆయకట్టు మొదలుకొని అనేక విషయాలపట్ల సీఎం, మంత్రులు దుష్ప్రచారం చేస్తున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 20.33 లక్షల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతోంది. రాష్ట్ర అవతరణకు ముందు పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పేరు చెప్పినా ఒక్క అనుమతి సాధించలేదు. మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ. 2,328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చింది.

పనులు చేపట్టకుండానే అంచనాలను రూ. 17,875 కోట్ల నుంచి రూ. 40 వేల కోట్లకు పెంచింది. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తున ఆనకట్ట నిర్మించేందుకు మహారాష్ట్ర అంగీకరించకపోవడం, నీటి లభ్యత కేవలం 44 టీఎంసీలు ఉండటం, పర్యావరణ, అటవీ అనుమతులకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొనే ప్రాజెక్టు రీడిజైనింగ్‌పై ఆలోచన చేశాం'అని హరీశ్‌రావు వివరించారు.

తుమ్మడిహెట్టి వద్ద ప్రయత్నాలు విఫలమైనందునే..

'తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించేందుకు మహారాష్ట్రలోని కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలతో జరిపిన సంప్రదింపులు విఫలమయ్యాయి. తుమ్మిడిహెట్టి వద్ద ప్రతిపాదించిన బ్యారేజీ నిర్మాణం కోసం ప్రభుత్వ పరంగా రాజకీయంగా ఎన్నో ప్రయత్నాలు చేశాం. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ సూచన మేరకు మేడిగడ్డను ఎంపిక చేశాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటినే నిల్వ చేసే అవకాశం ఉండేది.

కానీ కేసీఆర్ ముందు చూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. ప్రాజెక్టును విస్తరించడం వల్లే అంచనా వ్యయం పెరిగింది. దేశంలో అతితక్కువ అంచనా వ్యయం పెంపుతో, అతితక్కువ సమయంలో నిర్మితమైన ప్రాజెక్టు కాళేశ్వరం మాత్రమే. పోలవరం ప్రాజెక్టు కుప్పకూలినా ఎన్నడూ సందర్శించని ఎన్‌డీఎస్‌ఏ.. ఇప్పుడు ఈడీ, సీబీఐ తరహాలో కేంద్ర ప్రభుత్వ జేబు సంస్థలా వ్యవహరిస్తోంది.


ఎన్‌డీఎస్‌ఏ నివేదిక వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిందని ప్రచారం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. రెండు రోజుల క్రితం శంకుస్థాపన చేసిన గంధమల్లకు నీరు ఎక్కడి నుంచి వస్తోందో చెప్పాలి'అని హరీశ్‌రావు ప్రభుత్వాన్ని నిలదీశారు.

నిందలు, దందాలు, చందాల నినాదంతో రేవంత్ పాలన: కేటీఆర్

'తెలంగాణ ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలకు పాతరేసిన సీఎం రేవంత్ దుర్మార్గపు విధానంతో రాజ్యమేలుతున్నాడు. బీఆర్‌ఎస్‌పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు చందాలు అనే నినాదంతో పాలన సాగిస్తున్నాడు. గోదావరి, కృష్ణాలో ప్రతి నీటిబొట్టునూ ఒడిసిపట్టి తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకే కేసీఆర్ కాలంతో పోటీపడి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును, సీతారామ ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశారు. అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం అనేక ప్రాజెక్టులు కడుతున్నా సీఎం, మంత్రులు, బీజేపీ నాయకులు మాట్లాడటం లేదు. దేశంలో, రాష్ట్రంలో ఏ ప్రాజక్టులు, బ్రిడ్జీలు కూలినా స్పందించని ఎన్‌డీఎస్‌ఏ.. కాళేశ్వరంలోని 100 కాంపోనెంట్లలో కేవలం ఒక్కచోట రెండు పిల్లర్లు కుంగితే ఏడాదిన్నరగా మరమ్మత్తు చేయకుండా రాద్ధాంతం చేస్తోంది.

ఎన్‌డీఎస్‌ఏ నివేదిక పేరిట బీజేపీ ఆఫీసులో ఎన్‌డీఏ రిపోర్ట్ తయారు చేసి దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ నివేదిక చెత్తబుట్టలో వేయడానికి తప్ప దేనికీ పనికి రాదని ఎల్ అండ్ టీ సంస్థ తేల్చిచెప్పింది. పార్లమెంటు నూతన భవనం, కాంగ్రెస్ కేంద్ర కార్యాలయాన్ని నిర్మించింది కూడా ఎల్ అండ్ టీ సంస్థే. కాంగ్రెస్, బీజేపీ కలసికట్టుగా తెలంగాణ రైతుల గొంతు నొక్కే కుట్ర చేస్తున్న నేపథ్యంలో జిల్లాకు కూడా వెళ్లి వాస్తవాలు చెప్తాం'అని కేటీఆర్ స్పష్టం చేశారు.



# మ్యాచ్‌ఫిక్సింగ్ అంటూ రాహుల్ గాంధీ పోస్టు.. తీవ్రంగా స్పందించిన భాజపా

**మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం సాధించేందుకు భాజపా మ్యాచ్‌ఫిక్సింగ్‌కు పాల్పడిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీఆరోపించారు.**

ఈ కబురు: మహారాష్ట్రలో భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కమలం పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని ఆరోపించారు. ప్రజాస్వామ్య రిగ్గింగ్‌కు ఆ ఎన్నికలు ఓ ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. బిహార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం అవుతుందని విమర్శించారు. దీనిపై భాజపా కౌంటర్ ఇచ్చింది. ఎన్నికల్లో అక్రమాలు ఎలా..? అంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ సుదీర్ఘ పోస్టు పెట్టారు. "ప్రజాస్వామ్య రిగ్గింగ్‌కు 2024లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఒక ఉదాహరణ. ఎన్నికల కమిషన్ నియామకం, నకిలీ ఓటర్ల నమోదు, పోలింగ్‌లో అవకతవకలు, ఆధారాలను దాయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. భాజపా ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థం చేసుకోవడం పెద్దకష్టం కాదు. రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిది. మోసం చేసే పార్టీ ఆటలో గెలవొచ్చు. కానీ అలాంటి గెలుపు వ్యవస్థలను దెబ్బతీస్తుంది. ఎన్నికల ఫలితాలపై ప్రజల విశ్వాసాన్ని నాశనం చేస్తుంది. ప్రజలంతా ఆధారాలను గమనించి సమాధానాల కోసం డిమాండ్ చేయాలి. ఎందుకంటే మహారాష్ట్ర తర్వాత బిహార్ ఎన్నికలు ఉన్నాయి. ఆ తర్వాత భాజపాకు ఓటమి భయం ఎక్కడుంటుందో అక్కడ ఇవే పునరావృతం అవుతాయి. మ్యాచ్‌ఫిక్సింగ్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విషం లాంటివి" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

ఇవే అంశాలను ఆయన ఓ జాతీయ మీడియా కాలమ్‌లో ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈసీ చాలా సార్లు వివరంగా చెప్పినా.. రాహుల్ గాంధీ మళ్లీ దేశంలోని వ్యవస్థలను బూచిగా చూపే పనిలో ఉన్నారని మండిపడింది. మహారాష్ట్ర శాసనసభకు 288 సీట్లు ఉన్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో భాజపా, శివసేన(శిందే), ఎన్‌సీపీ(అజిత్ పవార్) కూటమి 235 సీట్లు గెల్చుకుంది. ఒక్క కమలం పార్టీకే 132 స్థానాలు దక్కాయి. మరోవైపు ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.



# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్.. ఐదుగురు మావోయిస్టులు మృతి



**ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు.**

ఈ కబురు, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం గత కొన్ని రోజులుగా కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. బీజాపుర్ జిల్లాలోని నేషనల్ పార్క్‌లో జరుగుతున్న ఆపరేషన్‌లో మూడో రోజు మరో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీహైడ్రేషన్, పాముకాటు, తేనెటీగలు దాడి చేయడంతో కొందరు జవాన్లకు అస్వస్థత కలిగింది. గాలింపు సమయంలో మరికొందరు జవాన్లకు గాయాలయ్యాయి. గత మూడు రోజులుగా నేషనల్ పార్క్‌లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆపరేషన్ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. గడిచిన రెండు రోజుల్లో మావోయిస్టు అగ్రనేతలు సుధాకర్, భాస్కర్ మృతి చెందారు. సుధాకర్‌పై రూ.కోటి, భాస్కర్‌పై రూ.25లక్షల రివార్డ్ ఉంది. ప్రస్తుతం ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని భద్రతా బలగాలు వెల్లడించాయి.

80 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న నేషనల్ పార్క్ అటవీ ప్రాంతాన్ని మావోయిస్టులు తమకు సురక్షిత ప్రాంతంగా భావించారు. ఈ విస్తీర్ణంలో ఒక్క పోలీస్ స్టేషన్ గానీ.. క్యాంప్ గానీ లేదు. దాన్ని మావోయిస్టులు అవకాశంగా తీసుకుని ఇక్కడ స్థావరం ఏర్పాటు చేసుకున్నారు. నిఘా వర్గాల పక్కా సమాచారంతో పోలీసులు ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా దళాలు పాల్గొన్నాయి. కర్రెగుట్టల నుంచి మొదలుకొని అబూజ్‌మడ్ పర్వతాలతోపాటు నేషనల్ పార్కులో అణువణువూ జల్లెడ పడుతుండటంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కొద్దిరోజుల క్రితం పార్టీ దళపతి బస్వరాజ్ ఎదురుకాల్పుల్లో మృతిచెందగా.. నేషనల్ పార్కులో ఇప్పుడు అగ్ర కమాండర్లు మరణిస్తున్నారు. ఇదే ప్రాంతంలో భారత బలగాలకు మోస్ట్ వాంటెడ్ అయిన మావోయిస్టు నేత మడావి హిడ్మా కూడా ఉన్నట్లు సమాచారం. అతడి లక్ష్యంగానే ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.



# ట్రంప్-జిన్‌పింగ్ ఫోన్‌కాల్ వేళ.. లండన్‌లో అమెరికా-చైనా వాణిజ్య చర్చలు

**చైనా ప్రతినిధులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సలహాదారుల మధ్య సోమవారం లండన్‌లో వాణిజ్య చర్చలు జరగనున్నాయి.**

ఈ కబురు: ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా-చైనా తమ వాణిజ్య వివాదాలను తగ్గించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో చైనా ప్రతినిధులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సలహాదారుల మధ్య సోమవారం లండన్‌లో వాణిజ్య చర్చలు జరగనున్నాయి. తమ దేశం తరపున ట్రెజరీ మంత్రి స్కాట్ బెసెంట్, వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్, వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ పాల్గొంటారని ట్రంప్ వెల్లడించారు. అలాగే ఈ సమావేశం బాగా జరగాలని ఆయన ఆకాక్షించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తో ట్రంప్ ఫోన్ కాల్‌లో మాట్లాడిన తర్వాత ఈ చర్చల ప్రకటన రావడం గమనార్హం .

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క. ఆ పరిణామాలతో అమెరికా జీడీపీలో క్షీణత కనిపించింది. చైనా విషయానికొస్తే అమెరికాకు గత నెలలో ఎగుమతులు భారీగా తగ్గడంతో, ఆ దేశ తయారీ పరిశ్రమపై ప్రభావం పడింది. చైనా ఫ్యాక్టరీల కార్యకలాపాలు 16 నెలల క్షీణతకు చేరాయి. దాంతో ఇరుదేశాలూ వాణిజ్య యుద్ధంలో సంధికి వచ్చాయి.

వాణిజ్య వివాదాలను పరిష్కరించుకోవడానికి, మరిన్ని చర్చలు జరిపే నిమిత్తం టారిఫ్ యుద్ధానికి 90 రోజుల విరామం ఇస్తున్నట్లు ప్రకటించాయి. జెనీవాలో ఇరువర్గాల మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ప్రకటనలు వెలువడిన సంగతి తెలిసిందే.

"చైనాతో మంచి భేటీ జరిగింది. చాలా విషయాలు చర్చకు వచ్చాయి. కొన్నింటిపై ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది. రెండు దేశాలకు ప్రయోజనకర నిర్ణయాలు తీసుకోవాలనే మేం కోరుకుంటున్నాం. మంచి పురోగతి లభించింది" అని ఆయన రాసుకొచ్చారు.

ఈనేపథ్యంలో లండన్‌లో మరోసారి చర్చలు జరగనున్నాయి. ఈవిషయాన్ని ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. వాటికి సంబంధించి ఇతర వివరాలు షేర్ చేయలేదు. అయితే చైనా తరఫున ఎవరు హాజరుఅవుతారో తెలియాల్సి ఉంది. గురువారం చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడిన సంగతి తెలిసిందే. దాదాపు గంటన్నరపాటు సాగిన ఈ సుదీర్ఘ సంభాషణ సానుకూలంగా ముగిసిందని ట్రంప్ ప్రకటించారు. సుంకాలతోపాటు అరుదైన మూలకాల (రేర్ ఎర్త్ మినరల్స్) సరఫరా విషయంలో తలెత్తిన అవరోధాలను తొలగించే దిశగా త్వరలో రెండు దేశాల మధ్య చర్చలు సాగుతాయని వెల్లడించారు. వాణిజ్య ప్రతిష్టంభన తొలగింపే ఈ చర్చల లక్ష్యం కాబోతోందని వివరించారు. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య జరగనున్న చర్చలకు లండన్ వేదికగా మారింది.

# యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోంది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.**

ఈ కబురు,హైదరాబాద్: దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు."ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయి" అని కిషన్ రెడ్డి విమర్శించారు.

# మండే ఎండ.. విపరీతంగా ఉక్కపోత



**రాష్ట్రంలో ఇదీ ప్రస్తుత వాతావరణ పరిస్థితి**
**మందగమనంలో నైరుతి రుతుపవనాలు**
**ముందస్తుగా మురిపించి.. సీజన్ వచ్చాక వానలు కరువు**
**మరో నాలుగు రోజులు ఇదే పరిస్థితి: వాతావరణ శాఖ**


ఈ కబురు, హైదరాబాద్: ముందస్తుగా మురిపించిన నైరుతి రుతుపవనాలు.. రాష్ట్రంలో ప్రస్తుతం కాస్త నెమ్మదించాయి. సాధారణంగా నైరుతి రుతుపవనాల సీజన్‌ను జూన్ 1వ తేదీ నుంచి సెప్టెంబరు నెలాఖరు వరకు పరిగణిస్తారు. కానీ ఈసారి వారం రోజుల ముందే రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. తొలి నాలుగు రోజులు అత్యంత చురుకుగా కదిలాయి. దీంతో పలుచోట్ల తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్నిచోట్ల భారీవర్షాలు, ఒకట్రెండు చోట్ల అతిభారీ వర్షాలు సైతం నమోదయ్యాయి. కానీ వాస్తవ సీజన్ ప్రారంభం(జూన్ 1వ తేదీ) నుంచి రుతుపవనాల కదలికలు కాస్త మందగించాయి.

దీంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకొని ఉష్ణోగ్రతలు పెరిగాయి. సాధారణంగా రోహిణి కార్తె చివర్లో తీవ్రస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. ప్రస్తుతం పొద్దంతా ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతూ తీవ్రమైన ఉక్కపోత ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. సాయంత్రానికి వాతావరణం కాస్త చల్లబడినా వర్షాలు మాత్రం కురవటంలేదు. ఈ నెల తొలి వారంరోజుల్లో 26 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదు కావాల్సి ఉండగా.. అందులో సగం కూడా కురవలేదు.

రెండోవారం తర్వాతే..: ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వర్షాలకు అనుకూలంగా లేవు. మరో నాలుగైదు రోజులపాటు ఇదే తరహా వాతావరణం ఉంటుందని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నారు. జూన్ రెండోవారం తర్వాతే వర్షాలకు అనుకూల పరిస్థితులు ఉంటాయని అంటున్నారు. మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం, వాయుగుండం, తుఫాన్ల ప్రభావంతోనే నైరుతి సీజన్ వర్షాలు ఎక్కువ కురుస్తాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకు బంగాళాఖాతంలో అలాంటి పరిస్థితులు ఏర్పడలేదు.

ప్రస్తుతానికి వాతావరణ శాఖ సైతం ఎలాంటి అంచనాలను విడుదల చేయలేదు. శుక్రవారం రాష్ట్రంలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగానే నమోదయ్యాయి. అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత రామగుండంలో 40 డిగ్రీల సెల్సియస్, అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత హనుమకొండలో 23ల డిగ్రీ సెల్సియస్‌గా నమోదయ్యాయి. రానున్న మూడు రోజులు కూడా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థితిలోనే నమోదవుతాయని వాతావరణ శాఖ ప్రకటించింది.

# పెరిగిన కరోనా కేసులు.. ఐదు వేలు దాటిన యాక్టివ్ కేసుల సంఖ్య



ఈ కబురు: దేశంలో అంతరించిపోయిందనుకున్న కరోనా మహమ్మారి మరోసారి పంజా విసురుతోంది. గత మే 20 నుంచి దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతూనే ఉన్నాయి. అలాగే ప్రతి రోజు కరోనా నుంచి కోలుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుంది. కానీ పాజిటివ్ కేసుల సంఖ్య అధికంగా ఉండటంతో భారతదేశంలో కోవిడ్-19 యాక్టీవ్ కేసులు 5,364కి చేరినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో 498 కొత్త కేసులు, నలుగురు మరణాలు నమోదయ్యాయి. కేరళ రాష్ట్రం 1,679 యాక్టివ్ కేసులతో అత్యధికంగా ఉంది. ఆ తర్వాత గుజరాత్ (615), పశ్చిమ బెంగాల్ (596), ఢిల్లీ (562) ఉన్నాయి. ఈ పెరుగుదలకు కారణం JN.1 వేరియంట్, ఇది దేశంలో 53% కేసులకు కారణంగా ఉంది.

అలాగే NB.1.8.1-LF.7 వంటి కొత్త సబ్‌వేరియంట్లు. ఇవి ప్రస్తుతం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ చే వేరియంట్స్ అండర్ మానిటరింగ్ గా వర్గీకరించబడ్డాయి. అయినప్పటికీ, ఈ కేసులు ఎక్కువగా తేలికపాటి లక్షణాలతో ఉన్నాయని చాలా మంది రోగులు ఇంటి వద్ద సంరక్షణలో ఉన్నారని అధికారులు తెలిపారు. గత 24 గంటల్లో నమోదైన నాలుగు మరణాలలో రెండు కేరళలో, ఒకటి కర్ణాటకలో, ఒకటి పంజాబ్‌లో సంభవించాయి. అయితే ఈ కరోనా పెరుగుదల పరిస్థితిని ఎదుర్కోవడానికి, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆసుపత్రుల సన్నద్ధతను అంచనా వేయడానికి జూన్ 5న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్‌లు నిర్వహించింది. ఆక్సిజన్, ఐసోలేషన్ బెడ్‌లు, వెంటిలేటర్లు మరియు అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించమని రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది.

# ది అమెరికా పార్టీ'.. ఎలాన్ మస్క్ కొత్త పార్టీ పేరు ఇదేనా?



**కొత్త రాజకీయ పార్టీ పెట్టేందుకు ఎలాన్ మస్క్ ఓటింగ్ నిర్వహించారు. ఇందుకు 80శాతం మంది అనుకూలంగా ఓటు వేశారు.**

ఈ కబురు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో విభేదాల వేళ టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఓ ఆసక్తికర చర్చకు తెరలేపిన సంగతి తెలిసిందే. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి ప్రస్తావించిన ఆయన..తాజాగా దీనిపై తన 'ఎక్స్' మాధ్యమంలో ఓటింగ్ నిర్వహించారు. ఆసక్తికరంగా 80శాతం మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ క్రమంలోనే 'ది అమెరికా పార్టీ' అంటూ ఆయన చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. అసలేం జరిగిందంటే..

ట్రంప్ నకు వ్యతిరేకంగా పోస్టులు చేస్తున్న మస్క్.. 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ స్థాపించడానికి ఇది తగిన సమయమా అంటూ తన 22 కోట్ల ఫాలోవర్లను 'ఎక్స్'లో ప్రశ్నించారు. దీని కోసం పోల్ పెట్టారు. అనంతరం ఆ ఓటింగ్ ఫలితాన్ని ప్రకటిస్తూ.. "ప్రజలు చెప్పారు. 80శాతం మందికి ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ ఇప్పుడు అవసరమే. దీన్ని 80శాతం మంది అంగీకరించారు" అని వెల్లడించారు. 'ది అమెరికా పార్టీ' అంటూ మస్క్ ఈ పోస్ట్ చేయడంతో.. ప్రపంచ కుబేరుడు ఇదే పేరుతో కొత్త పార్టీ పెట్టబోతున్నారంటూ ప్రచారం మొదలైంది. దీనిపై మస్క్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.

ట్రంప్‌మస్క్ మధ్య విభేదాలు తీవ్రంగా మారిన సంగతి తెలిసిందే. బహిరంగంగానే వీరిద్దరూ పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయానికి తానే కారణమని మస్క్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ తోసిపుచ్చారు. తానెవరి సాయం లేకుండా నెగ్గానని సమాధానమిచ్చారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్) నుంచి తప్పించినందుకే మస్క్‌కు అంత ఆక్రోశమని అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇదే సమయంలో టెస్లా అధినేత కూడా సంచలన ఆరోపణలు చేశారు. లైంగిక వేధింపుల నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టైన్ కేసులో ట్రంప్ పాత్ర ఉందని, అందుకే ఆ కేసు దస్త్రాలను పూర్తిస్థాయిలో ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఈ పరిణామాల వేళ మస్క్ కొత్త పార్టీ చర్చ తీసుకురావడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# ముంబయి ఐసీటీకీ ముకేశ్ అంబానీ రూ.151 కోట్ల భారీ విరాళం

**ముంబయి ఐసీటీకి ముకేశ్ అంబానీ రూ.151 కోట్ల భారీ విరాళం ప్రకటించారు.**

**ముంబయి:** రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముకేశ్ అంబానీ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. తాను చదువుకున్న ముంబయిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి రూ.151 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించారు. ప్రముఖ రసాయన శాస్త్రవేత్త, ప్రొఫెసర్ ఎంఎం శర్మ జీవిత చరిత్ర 'డివైన్ సైంటిస్ట్' పుస్తకావిష్కరణ సభకు హాజరైన సందర్భంగా ఈ ప్రకటన చేశారు. ఈ మొత్తాన్ని దేనికైనా వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. 1970లో ఐసీటీ నుంచి ముకేశ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు. గతంలో దీన్ని యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీగా వ్యవహరించేవారు.

ఐసీటీలో మూడు గంటలకు పైగా గడిపిన ముకేశ్ అంబానీ.. తన ప్రసంగంలో యూడీసీటీలో తాను చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ప్రొఫెసర్ శర్మతో అనుబంధం, తర్వాతి కాలంలో ఆయన భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలకు ఎలా శ్రీకారం చుట్టిందీ వెల్లడించారు. భారత పరిశ్రమను లైసెన్స్ పర్మిట్ రాజ్ నుంచి విముక్తి కలిగిస్తేనే భారతదేశం పారిశ్రామిక దేశంగా వృద్ధి చెందుతుందని, ప్రపంచంలోని ఇతర దేశాలతో పోటీపడడం సాధ్యమవుతుందని శర్మ చెప్పేవారన్నారు. ఇదే విషయాన్ని పాలకులకు వివరించడంలో సఫలీకృతులయ్యారని పేర్కొన్నారు. తన తండ్రి ధీరూబాయ్ అంబానీలానే దేశాన్ని పారిశ్రామికంగా ఉన్నతంగా తీర్చిదిద్దాలని తపించేవారని పేర్కొన్నారు. ఆయనను 'గురు ఆఫ్ భారత్'గా కొనియాడారు. ఆయనకు గురుదక్షిణగా ఐసీటీకి రూ.151 కోట్లు విరాళం ఇస్తున్నట్లు అంబానీ ప్రకటించారు.

# బంగారు రుణాలపై ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలు విడుదల

**బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ నూతన మార్గదర్శకాలు జారీ చేసింది.**

**దిల్లీ:** బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ నూతన మార్గదర్శకాలు విడుదల చేసింది. వీటి ప్రకారం రుణదాతలు ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్), గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల ఆధారంగా రుణాలను మంజూరు చేయడానికి వీల్లేదు. బంగారం నాణ్యతతోపాటు, తాకట్టు తేదీకి తొలి 30 రోజుల్లో సగటు ముగింపు ధరను పరిగణనలోకి తీసుకోవాలి. లేదంటే ముందురోజు ముగింపు ధర ప్రకారమైనా రుణ గ్రహీతకు ఎంత మొత్తం అప్పుగా ఇవ్వొచ్చన్నది లెక్కించుకోవచ్చు. రూ.2.5 లక్షల కంటే తక్కువ రుణాలు తీసుకునే వారికి లోన్‌టువాల్యూ (ఎల్‌టీవీ) 85 శాతంగా ఆర్బీఐ నిర్ణయించింది. అలాగే, రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు 80 శాతం, రూ.5 లక్షలు దాటిన రుణాలకు 75శాతంగా నిర్ణయించింది.

తాకట్టు పెట్టే బంగారం వస్తువుల రూపంలో ఉంటే ఒక కేజీ, వెండి అయితే 10 కేజీలకు మించకూడదు. గోల్డ్ కాయిన్స్ రూపంలో ఉంటే ఒక్కో కాయిన్ 50 గ్రాములకు, వెండి కాయిన్స్ అయితే 500 గ్రాములకు మించరాదు. ఒక వేళ రుణాన్ని తిరిగి చెల్లిస్తే.. అదే రోజున తాకట్టు పెట్టిన బంగారాన్ని ఇవ్వాలి. కొన్ని సందర్భాల్లో గరిష్ఠంగా ఏడు పని దినాలకు మించకుండా బంగారాన్ని తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. అంతేకాకుండా రుణదాతకు, రుణ గ్రహీతకు మధ్య జరిగిన ఒప్పందంలో ఉండాల్సిన వివరాలను కూడా ఆర్బీఐ స్పష్టం చేసింది. తాకట్టు పెట్టే వస్తువుల వివరాలను, వాటి విలువను కచ్చితంగా పేర్కొనాలి. అప్పు తిరిగి చెల్లించకపోతే వేలం ప్రక్రియ ఎలా ఉంటుంది? దానికి సంబంధించిన వివరాలు డాక్యుమెంట్‌లో స్పష్టంగా ఉండాలి వేలానికి ముందు అప్పును తిరిగి చెల్లించేందుకు రుణ గ్రహీతకు ఇవ్వాల్సిన నోటీసు వ్యవధిని కూడా పేర్కొనాలి. ఒక వేళ తిరిగి చెల్లించకపోతే.. వేలం నుంచి మిగిలిన మొత్తాన్ని చెల్లించే వివరాలను కూడా డాక్యుమెంట్‌లో పేర్కొనాలి. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ సూచన మేరకు ఆర్‌బీఐ తన మార్గదర్శకాలను సవరించినట్లు సమాచారం. పసిడి రుణాల విషయంలో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలకు ఒకేతరహా నిబంధనలు ఉండాలన్న ఉద్దేశంతో ఆర్‌బీఐ ముసాయిదా మార్గదర్శకాలను జారీ చేసిన సంగతి తెలిసిందే.









# ఐపీఓ క్యాలెండర్: 3 సబ్‌స్క్రిప్షన్లు.. ఒక్కటే లిస్టింగ్

వచ్చే వారంలో ఒక కంపెనీ షేర్లు స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి. ఎస్ఎంఈ విభాగం నుంచి 3 సంస్థలు మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు వస్తున్నాయి.

స్టాక్ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు వచ్చే వారంలో మూడు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వస్తున్నాయి. ఈ మూడు సంస్థలు ఎస్ఎంఈ విభాగం నుంచే రానున్నాయి. ఇక ఇప్పటికే సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న ఓ కంపెనీ వచ్చే వారంలో లిస్ట్ కానుంది. గత నెలలో ఏడు కంపెనీలు మెయిన్‌బోర్డ్ లిస్టింగ్‌లు రాగా.. వచ్చే వారంలో ప్రధాన బోర్డు నుంచి ఒక్క ఐపీఓ కూడా లేదు.

**సచీరోమ్ లిమిటెడ్**

ఎస్ఎంఈ విభాగం నుంచి సచీరోమ్ లిమిటెడ్ ఐపీఓకు వస్తోంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా మొత్తం రూ.61.62 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 9న ప్రారంభమై 11న ముగియనుంది. ఈ ప్రక్రియ మొత్తం తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనుంది. 60.41 లక్షల షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.96 102గా నిర్ణయించారు.

**బంగారు రుణాలపై ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలు విడుదల**

జైనిక్ పవర్ అండ్ కేబుల్స్ లిమిటెడ్, అల్యూమినియం వైర్ రాడ్స్ తయారీ సంస్థ జైనిక్ పవర్ అండ్ కేబుల్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.51.30 కోట్లు సమీకరించేందుకు సిద్ధమవుతోంది. ధరల శ్రేణి రూ.100 110గా ఉంది. ఈ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ జూన్ 10న ప్రారంభమై 12తో ముగుస్తుంది. ఇష్యూలో భాగంగా 46.63 లక్షల తాజా షేర్లు జారీ చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తిగా తాజా షేర్లు జారీ ద్వారా జరగనుంది.

**మోనోలిథిష్ ఇండియా లిమిటెడ్**

రూ.82.02 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఎస్ఎంఈ విభాగం నుంచి మోనోలిథిష్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఐపీఓలో భాగంగా 57.36 లక్షల షేర్లు జారీ చేయనుంది. సబ్‌స్క్రిప్షన్ జూన్ 12న ప్రారంభమై 16న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.135 143గా కంపెనీ నిర్ణయించింది.

# ఇన్ఫోసిస్‌కు ఊరట.. రూ.32 వేల కోట్ల జీఎస్‌టీ నోటీసు నుంచి క్లీన్ చిట్





**రూ.32 వేల కోట్ల జీఎస్‌టీకి సంబంధించి తమకు క్లీన్ చిట్ లభించిందని ఇన్ఫోసిస్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది.**

దేశీయ రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ కు భారీ ఊరట లభించింది. రూ.32,403 కోట్ల జీఎస్‌టీ నోటీసుకు సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ నుంచి క్లీన్ చిట్ వచ్చింది. ఈ విషయాన్ని ఇన్ఫోసిస్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. 201819 నుంచి 202122 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ప్రీషోకాజ్ నోటీసు ప్రొసీడింగ్స్‌ను మూసివేస్తున్నట్లు డీజీజీఐ నుంచి తమకు సమాచారం అందినట్లు పేర్కొంది.

బంగారు రుణాలపై ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలు విడుదల

2017 నుంచి 2022 మధ్య ఇన్ఫోసిస్ విదేశీ శాఖల్లో జరిగిన వ్యయాలకు సంబంధించి రూ.32,403 కోట్ల జీఎస్‌టీ నోటీసు 2024 జులైలో ఇన్ఫోసిస్ అందుకుంది. ఈ ప్రీషోకాజ్ నోటీసును కర్ణాటక రాష్ట్ర జీఎస్‌టీ అధికారులు జారీ చేశారు. విదేశీ శాఖల నుంచి దిగుమతి చేసుకున్న సేవలపై రివర్స్ ఛార్జ్ మెకానిజం కింద ఈ నోటీసు పంపారు. ఈ మొత్తం 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయంలో 85 శాతానికి సమానం. డీజీజీఐ జారీ చేసిన నోటీసులపై ఇన్ఫోసిస్ అప్పట్లోనే స్పందించింది. గతంలో తమపై ఉన్న అన్ని జీఎస్‌టీ బాకీలను చెల్లించామని, కేంద్ర, రాష్ట్ర నిబంధనలను పూర్తిగా పాటిస్తున్నట్లు తెలిపింది. తాజాగా ఈ నోటీసుకు సంబంధించి ప్రొసీడింగ్స్‌ను మూసివేసినట్లు డీజీజీఐ వెల్లడించడంతో ఆ మేర ఇన్ఫోసిస్‌కు ఊరట లభించింది.

# రేట్ల కోతతో సూచీలు రయ్.. రయ్..





**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక రేట్లను 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించడం.. మన స్టాక్ మార్కెట్లో జోష్ నింపింది.**

**రూ.3.63 లక్షల కోట్లు పెరిగిన మదుపర్ల సంపద**

**ఎఫ్‌ఐఐ కొనుగోళ్లు- రూ.1,009.71 కోట్లు**

**డీఐఐ కొనుగోళ్లు- రూ.9,342.48 కోట్లు**

**సమీక్ష**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక రేట్లను 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించడం.. మన స్టాక్ మార్కెట్లో జోష్ నింపింది. నగదు నిల్వల నిష్పత్తిలో (సీఆర్ఆర్) 1% కోత విధించడం వల్ల డిసెంబరు కల్లా బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.2.50 లక్షల కోట్ల అదనపు నిధులు వచ్చే వీలుండటంతో వడ్డీ రేట్ల ప్రభావిత రంగాల షేర్లు దూసుకెళ్లాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 747 పాయింట్ల మేర లాభపడగా.. ఎన్ఎస్ఈ నిఫ్టీ తిరిగి 25,000 పాయింట్ల ఎగువకు వెళ్లింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 11 పైసలు పెరిగి 85.68 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు 1.62% పెరిగి 66.39 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో హాంకాంగ్, తైవాన్ మినహా మిగతా ప్రధాన దేశాల స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఐరోపా మార్కెట్లూ లాభాల్లోనే మొదలయ్యాయి.

బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ శుక్రవారం రూ.3.63 లక్షల కోట్లు పెరిగి రూ.451.13 లక్షల కోట్ల (5.26 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.

**స్వల్ప నష్టాల్లో మొదలైనా..**

బీఎస్ఈ సెన్సెక్స్ క్రితం రోజు ముగింపు (81,442.04)తో పోలిస్తే స్వల్ప నష్టంతో 81,434.24 పాయింట్ల వద్ద ఆరంభమైంది. ఆ తర్వాత వెంటనే లాభాల్లోకి వచ్చి, చివరి వరకు అదే ఒరవడిలో సాగింది. ఒక దశలో 82,299.89 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరినా, చివరకు 746.95 పాయింట్ల లాభంతో 82,188.99 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 252.15 పాయింట్లు పెరిగి 25,003.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 24,671.45 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని; 25,029.50 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని నమోదు చేసింది.

**రెండు మినహా మిగతావి రాణింపు**

సెన్సెక్స్ 30 షేర్లలో సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగతా 28 కంపెనీల షేర్లు లాభాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్ 4.93%, యాక్సిస్ బ్యాంక్ 3.15%, మారుతీ సుజుకీ 2.77%, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 2.5%, ఎటెర్నల్ 2.10%, ఎంఅండ్ఎం 2.02%, టాటా స్టీల్ 2.01%, టైటన్ 1.64%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 1.6% చొప్పున పెరిగాయి. బీఎస్ఈ రంగాల సూచీల్లో స్థిరాస్తి 4.74%, ఆర్థిక సేవలు 1.79%, లోహ 1.56%, వాహన 1.5%, కన్జూమర్ డ్యూరబుల్స్ 1.3%, బ్యాంకెక్స్ 1.25% రాణించాయి. ఇండస్ట్రియల్స్, భారీ యంత్రపరికరాల సూచీలు డీలాపడ్డాయి.

**వడ్డీ రేట్ల ప్రభావిత షేర్లలో కొనుగోళ్లు...**

ఆర్‌బీఐ నిర్ణయం వల్ల ఇళ్లు, వాహన అమ్మకాలు పెరుగుతాయనే అంచనాలు పెరిగాయి. ఫలితంగా స్థిరాస్తి రంగ సూచీ 5%, వాహన రంగ సూచీ 1.5%, బ్యాంకింగ్ సూచీ 1.25% రాణించాయి.

**స్థిరాస్తి:** గోద్రేజ్ ప్రోపర్టీస్ 6.75%, డీఎల్ఎఫ్ 6.16%, ఒబెరాయ్ రియాల్టీ 6.41%, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ 5.03%, శోభా 4.72%, మాక్రోటెక్ డెవలపర్స్ 3.68%, సిగ్నేచర్ గ్లోబల్ 3.02%; ఫోనిక్స్ మిల్స్ 2.31%, అనంత్ రాజ్ 1.2%, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ 1.19% పెరిగాయి.

**వాహన:** అశోక్ లేలాండ్ 3.53%, మారుతీ 2.64%, హీరో మోటోకార్ప్ 2.17%, భారత్ ఫోర్జ్ 2.09%, మహీంద్రా అండ్ మహీంద్రా 2.02%, అపోలో టైర్స్ 1.84%, ఐషర్ మోటార్స్ 1.8%, టీవీఎస్ మోటార్ కంపెనీ 1.09%, బజాజ్ 0.92%, టాటా మోటార్స్ 0.24% చొప్పున లాభపడ్డాయి.

**బ్యాంకింగ్:** యాక్సిస్ బ్యాంక్ 3.15%, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 2.5%, బ్యాంక్ ఆఫ్ బరోడా 1.65%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 1.61%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.42%, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 0.84%, ఫెడరల్ బ్యాంక్ 0.39%, ఐసీఐసీఐ బ్యాంక్ 0.16% చొప్పున రాణించాయి.

**జీవనకాల గరిష్ఠానికి బ్యాంక్ నిఫ్టీ**

నగదు నిల్వల నిష్పత్తిని (సీఆర్ఆర్) 1% తగ్గించాలని ఆర్‌బీఐ నిర్ణయించడంతో నిఫ్టీ బ్యాంక్ సూచీ కొత్త శిఖరాలను చేరింది. ఈ నిర్ణయం వల్ల మరింగా రుణాలిచ్చేందుకు అనువుగా, డిసెంబరు కల్లా రూ.2.5 లక్షల కోట్లు బ్యాంకింగ్ వ్యవస్థలోకి రానుండటమే ఇందుకు నేపథ్యం. శుక్రవారం ఎన్ఎస్ఈ నిఫ్టీ బ్యాంక్ సూచీ 817.55 పాయింట్లు పెరిగి 56,578.40 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 934.15 పాయింట్ల లాభంతో 56,995 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాన్ని నమోదు చేసింది.

# పాత గుర్తులను చెరిపేస్తున్న సమంత.. వైఎంసీ టాటూ మాయం!



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే హీరోయిన్లలో సమంత ఒకరు. సినిమాలు ఉన్నా లేకున్నా..ఆమె మాత్రం నెట్టింట ఎప్పుడూ సందడి చేస్తూనే ఉంటారు. తన వ్యక్తిగత విషయాలతో పాటు సినిమాలు, ఆరోగ్య సూత్రాలకు సంబంధించిన విషయాలను తన ఫాలోవర్స్‌తో పంచుకుంటూనే ఉంటారు. అలాగే తను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న సంస్థలను కూడా సోషల్ మీడియా వేదికగా ప్రమోట్ చేస్తూ ఉంటుంది.

అలా తాజాగా ఓ సంస్థకు సంబంధించిన ప్రమోషనల్ వీడియోని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఆ స్పెషల్ వీడియోలో సమంత 'నథింగ్ టు హైడ్' అని రాస్తూ.. నవ్వుతూ తిరిగి వెళ్లిపోతుంది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారగా..పలువురు నెటిజన్స్ సమంత టాటూపై కామెంట్ చేస్తున్నారు. ఆమె మెడపై ఉన్న 'వైఎంసీ' టాటు ఆ వీడియోలు కనిపించడం లేదు. దీంతో 'వైఎంసీ టాటూని తొలగించావా సమంత?' అని పలువురు నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మరికొంతమంది మేకప్‌తో అది కవర్ చేసినట్లు ఉన్నారని అభిప్రాయపడుతున్నారు.

**వైఎంసీ టాటూ స్పెషల్ ఏంటి?**

సమంత హీరోయిన్‌గా నటించిన తొలి చిత్రం 'ఏమాయ చేసావే'. గౌతమ్ మీనన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నాగచైతన్య హీరోగా నటించారు. 2010లో విడుదలైన ఈ ప్రేమ కథాచిత్రం .. ఆ ఏడాది సూపర్ హిట్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. తొలి చిత్రమే బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో దానికి గుర్తుగా సమంత 'వైఎంసీ'(ఏం మాయ చేసావే) అనే టాటుని వేయించుంది. ఈ టాటు తనకు చాలా స్పెషల్ అని సమంత పలు ఇంటర్వ్యూల్లోనూ చెప్పింది. నాగచైతన్యతో విడాకులు తీసుకున్నప్పటికీ సామ్ మాత్రం ఈ టాటుని తొలగించలేదు. తాజాగా ఈ టాటూ కనిపించకపోవడంతో మరోసారి చర్చనీయాంశంగా మారింది. కాగా, నాగచైతన్యతో ప్రేమలో ఉన్నప్పుడే సామ్ ఈ టాటూలు వేయించుకుంది. విడాకుల తర్వాత ఒక్కో టాటూని తొలగిస్తూ ఉన్నారు. ఇప్పటికే 'చై' అనే టాటూని తొలగించింది.

**వెబ్ సిరీస్.. సినిమాలతో బిజీ బిజీ**

ఇక సమంత కెరీర్ విషయానికొస్తే... విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'ఖుషి' (2023) సినిమా తర్వాత మరో తెలుగు చిత్రంలో నటించలేదు సమంత. అయితే తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌పై ఆమె నిర్మించిన తొలి చిత్రం 'శుభం' మే 9న విడుదలైంది. ఈ చిత్రంలో అతిథి పాత్రలో మెరిశారు. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' అనే వెబ్ సిరీస్‌తో పాటు 'మా ఇంటి బంగారం' అనే సినిమా చేస్తున్నారు సమంత.

# నటి విజయభాను మృతి.. అనంతపూర్ To అమెరికా.. 100కు పైగా సినిమాలు



అలనాటి నటి విజయభాను (68) ఇక లేరు. అమెరికాలో స్థిరపడిన ఆమె ఏప్రిల్ నెలలో భారత్‌కు వచ్చారు. అయితే, అదే నెల 24న తీవ్రమైన ఎండల వల్ల ఆమెకు వడదెబ్బ సోకడంతో మరణించారు. ఆమె ఆకస్మిక మృతి పట్ల జయప్రద, సుమన్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. తాజాగా నటి విజయభాను గురించి తన సోదరి డా. సింధూరి అమెరికా నుంచే పలు విషయాలను పంచుకున్నారు. ' మా అక్క ప్రేరణ వల్ల నేను కూడా అమెరికా వచ్చి స్థిరపడ్డాను. చాలామందికి ఆమె సాయం చేశారు. ఆమె జీవితం చాలామందికి స్ఫూర్తిదాయకమైనది. అందుకే ఆమె జీవితంపై ఒక పుస్తకం రచించాలని కోరుకుంటున్నాను. జయప్రద అంటే మా అక్కకు చాలా ఇష్టం. చెన్నైలో జరిగిన మా అక్క దశదినకర్మకు కూడా ఆమె హాజరయ్యారు. భారత గడ్డపైనే తనువు చాలించాలని మా అక్కకు ఉన్న చివరి కోరిక.. ఇలా అనుకోకుండానే ఆమె ఆకాంక్ష తీరింది. కానీ, ఆమె లేని లోటు మాకు ఎవరూ పూడ్చలేరు.' అని ఆమె చెప్పుకొచ్చారు.

అనంతపురం జిల్లాకు చెందిన విజయభాను సినిమా ఛాన్సుల కోసం చెన్నైకి వెళ్లి తన సత్తా చాటారు. 70వ దశకంలో అప్పటి టాప్ హీరోల సినిమాల్లో నటించారు. ఆరోజుల్లో రాజబాబు విజయభాను జంటకు ఒక సపరేట్ ఫ్యాన్ బేస్ ఉండేది. సుమారు వందకు పైగా సినిమాల్లో నటించిన విజయభాను కెరీర్ టాప్‌లో ఉన్న సమయంలోనే ఒక అమెరికన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత అమెరికాఓ స్థిరపడ్డారు. లాస్ ఏంజెల్స్ లో 'శ్రీ శక్తి శారదా నృత్యనికేతన్' పేరుతో నృత్య కళాశాల స్థాపించిన ఆమె వేలాది మందికి శిక్షణ ఇచ్చారు. అమెరికాలో ఏదైనా సాయం కోసం వెళ్లిన తెలుగు వారికి ఆమె ఎంతో అండగా నిలబడ్డారని చెప్పుకుంటారు.

1979లో విడుదలైన 'ఇది కథ కాదు' సినిమాకు గాను ఆమెకు నంది అవార్డు దక్కింది. చిరంజీవి, కమల్ హాసన్, జయసుధలతో కలిసి పోటీపడి ఆమె నటించారు. కె. బాలచందర్ తెరకెక్కించిన ఈ చిత్రం అప్పట్లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇందులో నటించిన జయసుధకు ఉత్తమ నటిగా నంది అవార్డు దక్కగా.. ఉత్తమ సహాయ నటిగా విజయభానుకు దక్కింది. ఎన్టీఆర్ నటించిన నిప్పులాంటి మనిషి చిత్రంలో కూడా ఆమె మెప్పించారు.

# సూర్య చేయాల్సిన క్రేజీ సినిమా ఇక లేనట్లేనా?

హీరో సూర్యకు గత కొన్నేళ్ల నుంచి సరైన హిట్ అనేదే లేదు. 'విక్రమ్' మూవీలో రోలెక్స్ అనే అతిథి పాత్ర తప్పితే చెప్పకోదగ్గ మూవీస్ రావట్లేదు. గత రెండు చిత్రాల్లో 'కంగువ' అట్టర్ ఫ్లాప్ కాగా, గత నెలలో వచ్చిన 'రెట్రో'.. తమిళంలో మాత్రం కలెక్షన్ సాధించింది. ఇది తప్పితే హిట్ కాదు. ఇలా కెరీర్ పరంగా ఇబ్బంది పడుతున్న సూర్య.. ప్రస్తుతం తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి మూవీపై గట్టిగానే ఆశలు పెట్టుకున్నాడు. అలానే టాలీవుడ్‌పైనే గట్టిగా ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం తెలుగు దర్శకులతో పనిచేసేందుకు సూర్య ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నాడట. ఈ క్రమంలో గతంలో కమిట్ అయిన 'వడివాసల్' అనే చిత్రాన్ని పక్కనబెట్టేసినట్లు టాక్ వినిపిస్తుంది. తమిళంలో స్టార్ డైరెక్టర్ వెట్రిమారన్.. సూర్యతో ఈ సినిమా తీయాలని అనుకున్నాడు. మూడేళ్ల క్రితం ఇందుకు తగ్గ ఏర్పాట్లు కూడా జరిగాయి. ఏమైందో ఏమో గానీ ఈ ప్రాజెక్ట్ అలా సైడ్ అయిపోయింది. స్క్రిప్ట్ ఇంకా పూర్తిస్థాయిలో సెట్ కాకపోవడమే దీనికి కారణం అని తెలుస్తోంది.

మరోవైపు పాన్ ఇండియా ట్రెండ్‌లో పలువురు టాలీవుడ్ దర్శకులు ముందు వరసలో ఉన్నారు. దీంతో సూర్య ఇప్పుడు ఫోకస్ అంతా తెలుగు ఇండస్ట్రీపై పెట్టాడని తెలుస్తోంది. ఈ రూమర్స్ బట్టి చూస్తుంటే త్వరలో సూర్య.. స్ట్రెయిట్ తెలుగు మూవీస్ మరిన్ని చేస్తాడేమో అనిపిస్తుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

సూర్యకు తమిళంతో పాటు తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. కానీ అందుకు తగ్గ సినిమాలు సెట్ కావట్లేదు. సూర్యని ప్రస్తుత తరం తమిళ దర్శకులు సరిగా ఉపయోగించుకోలేకపోతున్నారు. ఈ కారణంతోనే ఇకపై యువ దర్శకులకు ఛాన్స్ ఇవ్వాలని సూర్య అనుకుంటున్నట్లు తెలుస్తోంది.



# 'కన్నప్ప 'కు బ్రాహ్మణ సంఘాలు హెచ్చరిక



మంచు విష్ణు నటిస్తున్న కొత్త చిత్రం 'కన్నప్ప'కు అనేక అడ్డంకులు వస్తూనే ఉన్నాయి. కొద్దిరోజుల క్రితం ఈ సినిమాకు సంబంధించిన హార్డ్‌డిస్క్ మాయం కావడంతో మూవీ టీమ్ తీవ్ర ఆందోళన చెందింది. పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. అయితే, తాజాగా 'కన్నప్ప' మీద బ్రాహ్మణ సంఘాలు భగ్గుమంటున్నాయి.

తమ వర్గాన్ని కించపరిచేలా ఈ చిత్రంలో రెండు పాత్రలు ఉన్నాయిని వారు ఆరోపిస్తున్నారు.కన్నప్ప సినిమా జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే సినిమా ప్రమోషన్స్ కార్యక్రమాల విషయంలో జోరు పెంచింది. ఈ క్రమంలోనే తాజాగా ఈ మూవీలోని పిలక, గిలక పాత్రలను పరిచయం చేస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో బ్రాహ్మణ సంఘాలు మండిపడుతున్నాయి. అయితే, గుంటూరులో నేడు (శనివారం) జరగనున్న కన్నప్ప సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఆ పేరు తొలగిస్తున్నట్లు ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ వివాదం గురించి బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు శ్రీధర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'మంచు మోహన్‌బాబు కుటుంబం బ్రాహ్మణులను కించపరుస్తుంది. గతంలోనూ ఇలాంటి పొరపాట్లు చేశారు. కన్నప్ప సినిమాలో పిలక, గిలక పాత్రలు లేవంటూ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అధికారికంగా ప్రకటించాలి. ఈ పాత్రలపై క్లారిటీ ఇవ్వకపోతే కోర్టును ఆశ్రయించి సినిమాను అడ్డుకుంటాం.' అని శ్రీధర్ హెచ్చరించారు.



ఈ చిత్రంలో మంచు విష్ణు సరసన ప్రీతీ ముకుందన్ హీరోయిన్‌గా నటించారు. మోహన్‌బాబు, ఆర్.శరత్‌కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం ఇతర కీలకపాత్రల్లో నటించారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు నిర్మించారు.

# పాన్ వరల్డ్ హీరోయిన్ రీఎంట్రీ..



మలయాళంలో హీరోయిన్‌గా రంగప్రవేశం చేసి, టాలీవుడ్, కోలీవుడ్‌లను దాటి ఉత్తరాది భాషల్లోనూ తన కంటూ స్టార్ ఇమేజ్‌ను సంపాదించుకున్న తెలుగింటి ఆడపడుచు రంభ. సర్గం (1992) అనే మలయాళ చిత్రం ద్వారా కథానాయకిగా రంగప్రవేశం చేసిన ఈ బ్యూటీ అదే ఏడాదిలో తెలుగులో కూడా ఎంట్రీ ఇచ్చేశారు. ఆపై తమిళం, కన్నడం, మలయాళం, హిందీ, బెంగాలీ, బోజ్‌పురి, ఆంగ్లం మొదలగు 8 భాషల్లో నటించి అప్పట్లోనే పాన్ వరల్డ్ కథానాయకిగా వెలిగారు. అలా రెండు దశాబ్దాలకు పైగా అగ్ర కథానాయకిగా రాణించిన రంభ చివరిగా తమిళంలో పెణ్ సింగం (2010) అనే చిత్రంలో గెస్ట్ అప్పీయరెన్స్ ఇచ్చారు. అలా 100కు పైగా చిత్రాల్లో నటించిన ఈమె 2010లో కెనడాకు చెందిన ఇంద్రకుమార్ పద్మనాధన్ అనే పారిశ్రామిక వేత్తను పెళ్లాడారు. ఆ తరువాత కూడా కొన్ని చిత్రాల్లో నటించిన రంభ 2017 తరువాత నటనకు దూరమయ్యారు. కాగా 49 ఏళ్ల రంభ ఇప్పుడు చెన్నైకి మకామ్ మార్చి మళ్లీ సినిమాలపై దృష్టి సారిస్తున్నారు. ఇప్పుడు మళ్లీ నటించాలా, నిర్మాతగా చిత్రాలు నిర్మించాలా అనే సందిగ్ధంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈమె ఇంతకుముందు చిత్ర నిర్మాణం ప్రారంభించి త్రీ రోజెస్ అనే చిత్రాన్ని నిర్మించారన్నది తెలిసిందే. అయితే, ఆ చిత్రం రంభను నిరాశపరచింది. కొందరు దర్శకులు మాత్రం రంభ నిర్మించే చిత్రాలకు పనిచేయాలని ఆశపడుతున్నట్లు టాక్.. కారణం ఆమె భర్త వేల కోట్లకు అధిపతి కావడమేననే టాక్ మరో పక్క సామాజక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఇకపోతే ఒక తమిళ చిత్రంలో పార్థిబన్, రంభ కలిసి నటించారు. అలా షూటింగ్‌కు వచ్చిన ఆమెను చూసిన పార్థిబన్‌తో పాటు తదితర సినీ ప్రముఖులు రంభ సార్ అంటూ ఆమెను తెగ అభిమానిస్తూ చుట్టుముట్టేశారు. అలాంటి రంభ ఇప్పుడు మళ్లీ నటించడానికి సిద్ధం అవుతున్నారు. అందుకోసం ప్రత్యేకంగా ఫొటో షూట్ నిర్వహించి ఆ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. అవి ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.



# సబలెంకాకు షాక్.. ఫ్రెంచ్ ఓపెన్ మహిళా విజేతగా కోకో గాఫ్

**రెండేళ్ల కిందట యూఎస్ టైటిల్‌ను నెగ్గి అదరగొట్టిన అమెరికా యువ క్రీడాకారిణి కోకో గాఫ్ ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ మెరిసింది. ఫైనల్‌లో సంబలెంకాను చిత్తు చేసి ఛాంపియన్‌గా నిలిచింది.**

**పారిస్:** అమెరికా యువ క్రీడాకారిణి కోకో గాఫ్ అదరగొట్టింది. ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్‌లో సబలెంకాను చిత్తు చేసిన కోకో గాఫ్ తొలిసారి తన ఖాతాలో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను వేసుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో బెలారస్‌కు చెందిన సబలెంకాపై 76, 62, 64 తేడాతో కోకో గాఫ్ విజయం సాధించింది. 2023లో యూఎస్ ఓపెన్ టైటిల్‌ను దక్కించుకున్న కోకో ఇప్పుడు ఫ్రెంచ్ ఓపెన్‌ను సొంతం చేసుకుంది.

**తొలి రౌండ్ ఓడినా..**

ఫైనల్ మ్యాచ్ తొలి రౌండ్‌లోనే కోకో గాఫ్‌కు ఆరంభంలోనే చుక్కెదురైంది. డిఫెండింగ్ ఛాంపియన్ స్వైటెక్ చురుకైన ఆటతీరుతో ఓడించి ఫైనల్‌కు చేరిన సబలెంకాపై మొదటి రౌండ్‌లో చివరి వరకు పోరాడినా గాఫ్‌కు ఓటమి తప్పలేదు. 76 తేడాతో సబలెంకా ముందంజ వేసింది. అయితే, రెండో రౌండ్‌లో అద్భుతంగా పుంజుకున్న కోకో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. 62 తేడాతో గెలిచి టైటిల్ రేసులోకి దూసుకొచ్చింది. హోరాహోరీగా సాగిన మూడో రౌండ్‌లో విజయం ఇరువురిని దోబూచలాడింది. అయితే, చివరి పాయింట్ బ్రేక్ చేసిన కోకో 64 తేడాతో మూడో రౌండ్ గెలిచి తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ దాదాపు రెండున్నర గంటలపాటు సాగింది.

# మౌనంగా చూస్తూ ఉండలేం: బెంగళూరు తొక్కిసలాట ఘటనపై బీసీసీఐ సీరియస్

**బెంగళూరు తొక్కిసలాట ఘటన ఎన్నో కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో మార్గదర్శకాల జారీకి యోచిస్తోంది.**



ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 11మంది మృతికి కారణమైన ఈ ఘటనను బీసీసీఐ తీవ్రంగా పరిగణిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వేడుకల నిర్వహణకు మార్గదర్శకాల జారీకి ఆలోచన చేస్తోంది. ఈమేరకు బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా మీడియాతో మాట్లాడారు .

**"మేం మౌనంగా చూస్తూ ఉండలేం. ఏదోఒ**కటి చేయాలి. ఇది ఆర్సీబీకి సంబంధించిన ప్రైవేటు వ్యవహారం. కానీ ఈ దేశంలో క్రికెట్ వ్యవహారాలకు మేం బాధ్యత తీసుకోవాల్సిందే. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రయత్నిస్తున్నాం'' అని వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించిన సంగతి తెలిసిందే. ''నేను ఆడేటప్పుడైనా.. ఇప్పుడైనా, భవిష్యత్తులోనైనా సరే.. విజయోత్సవ ర్యాలీలను నేను సమర్థించను. ఇలాంటివి ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేస్తాయి. గెలవడం ముఖ్యం.. వేడుకలు కాదు. అన్నింటికంటే వ్యక్తుల జీవితాలు ముఖ్యం. కాబట్టి మనం ఎలాంటి పరిస్థితులకైనా సిద్ధంగా లేకపోతే.. ఈ రోడ్‌షోలు నిర్వహించకపోవడమే మంచిది'' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందగా.. 50 మందికి పైగా గాయపడిన ఘటన విషాదం రేపిన విషయం తెలిసిందే. తాజాగా కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) కార్యదర్శి ఎ.శంకర్, కోశాధికారి ఇ.ఎస్. జైరాం తమ పదవులకు రాజీనామా చేశారు. ఆర్సీబీ యాజమాన్యం, కేఎస్‌సీఏ అధ్యక్షుడు రఘురామ్ భట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్‌ను బాధ్యులుగా పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు.ఇప్పటికే బెంగళూరు నగర కమిషనర్ బి.దయానంద్‌ను సస్పెండ్ చేయగా.. సీఎం సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శిని విధుల నుంచి తొలగించారు. మరికొందరు ఉన్నతాధికారులపైనా బదిలీ/సస్పెన్షన్ వేటు పడింది.ఇక, ఈ ఘటనకు సంబంధించిన ఆర్‌సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసలెతో పాటు డీఎన్ఏ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు సునీల్ మ్యాథ్యూ, కిరణ్, సుమంత్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

# ఓపెనర్‌గా రాహుల్ వద్దు.. శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో రావాలి: ఆసీస్ మాజీ కెప్టెన్



**త్వరలో ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టెస్టుల సిరీస్‌లో టీమ్ఇండియా తుది జట్టు కూర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.**

ఇంగ్లాండ్, భారత్ మధ్య జూన్ 20 నుంచి ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. ఈ సిరీస్‌కోసం ఇప్పటికే భారత జట్టును ప్రకటించారు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 18 మంది సభ్యుల జట్టును ఎంపిక చేశారు. టీమ్ఇండియా ఇప్పటికే యూకేకు చేరుకుంది. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో తుది జట్టు కూర్పు ఎలా ఉంటుందనే దానిపై ఆసక్తి నెలకొంది. కేఎల్ రాహుల్ , యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్లుగా పంపుతారని వార్తలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా మేనేజ్‌మెంట్‌కు ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ కొన్ని సూచనలు చేశాడు. సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్లుగా పంపాలని సూచించాడు.

మౌనంగా చూస్తూ ఉండలేం: బెంగళూరు తొక్కిసలాట ఘటనపై బీసీసీఐ సీరియస్

'సాయి సుదర్శన్ నాకు క్లాస్, టెక్నికల్ ప్లేయర్‌గా కనిపిస్తున్నాడు. ఇంగ్లాండ్‌లో అతను యశస్వి జైస్వాల్‌తో ఓపెనింగ్ చేస్తాడని భావిస్తున్నాను. సుదర్శన్ టెస్టుల్లో బాగా రాణిస్తాడని అనుకుంటున్నా. ఓపెనర్లుగా ఇద్దరు యువ ఆటగాళ్లు ఉంటే మూడో స్థానంలో అనుభవం ఉన్న కేఎల్ రాహుల్ లేదా కరుణ్ నాయర్‌ను ఆడించొచ్చు. ఇలా జరిగితే శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో వచ్చే అవకాశముంది. యువ కెప్టెన్ అయిన గిల్‌కు ఇది లాభం చేకూరుస్తుంది. ఎందుకంటే ఓపెనింగ్ లేదా మూడో స్థానంలో అతను బ్యాటింగ్ చేయాల్సిన అవసరం లేదు. ఇంగ్లాండ్ సిరీస్‌లో టీమ్ఇండియా టాప్5 బ్యాటర్లలో సుదర్శన్, జైస్వాల్, రాహుల్, గిల్, కరుణ్ నాయర్ ఉండొచ్చు' అని ఐసీసీ రివ్యూలో పాంటింగ్ పేర్కొన్నాడు.

జూన్ 13న ప్రారంభమయ్యే టీమ్ఇండియా ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్ తర్వాత బ్యాటింగ్ ఆర్డర్‌పై జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకుంటుందని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్‌కు బయలుదేరేముందు పేర్కొన్నాడు. 'బ్యాటింగ్ ఆర్డర్‌పై మేము నిర్ణయం తీసుకోలేదు. మాకు ఇంకా కొంత సమయం ఉంది. మేము ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ఆడతాము. లండన్‌లో 10 రోజుల శిబిరం ఉంటుంది. అక్కడికి వెళ్లిన తర్వాత బ్యాటింగ్ ఆర్డర్‌పై నిర్ణయం తీసుకోవచ్చని అనుకుంటున్నాను. టెస్టు జట్టుకు సారథ్యం వహించడం పెద్ద బాధ్యత. ఈ గొప్ప సవాలు (ఇంగ్లాండ్ సిరీస్) కోసం ఎదురుచూస్తున్నాము' అని గిల్ అన్నాడు.

# నార్వే చెస్ టోర్నీ ఛాంపియన్‌గా కార్ల్‌సన్..

## మూడో స్థానానికి గుకేశ్ పరిమితం






**నార్వే చెస్ టోర్నమెంట్లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ టైటిల్ రేసులో వెనుకబడ్డాడు. తొమ్మిదో రౌండ్లో వీయ్‌యీ (చైనా)ను ఓడించిన భారత స్టార్ 14.5 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచిన అతడు చివరి రౌండ్‌లో ఓటమితో మూడో స్థానానికి పరిమితమయ్యాడు.**

**స్టావెంజర్ (నార్వే):** నార్వే చెస్ టోర్నమెంట్లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ మూడో స్థానానికి పరిమితమయ్యాడు. తొమ్మిదో రౌండ్ వరకు ఈ భారత స్టార్ 14.5 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచిన అతడు.. పదో రౌండ్‌లో ఓటమిపాలయ్యాడు. చివరి రౌండ్లో ఫాబియానో కరువానా (అమెరికా)తో గుకేశ్ తలపడ్డాడు. మరోవైపు ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ (16) తన చివరి రౌండ్‌లో గెలిచి టైటిల్‌ను దక్కించుకున్నాడు. అగ్రస్థానంలో ఉన్న కార్ల్‌సన్ చేతిలో అర్జున్ ఓడిపోయాడు. మహిళల విభాగంలో కోనేరు హంపి మూడో స్థానంతో టోర్నీని ముగించింది. తొమ్మిదో రౌండ్లో లీ టింగ్‌జీ (చైనా) చేతిలో ఓడి 13.5 పాయింట్లతో రెండో స్థానానికి చేరింది. చివరి రౌండ్లో వెన్‌జున్ (చైనా)తో హంపి క్లాసికల్‌గేమ్‌ను డ్రా చేసుకుంది. అయితే ఆర్మగెడినో విభాగంలో విజయం సాధించింది. దీంతో హంపి ఖాతాలో 15 పాయింట్లు వచ్చి చేరాయి. అగ్రస్థానంలో ఉన్న అనా ముజ్‌చుక్ (ఉక్రెయిన్, 16.5).. వైశాలితో జరిగిన క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకోవడంతో టైటిల్‌ను సొంతం చేసుకుంది. చివరి రౌండ్‌లో పుంజుకున్న చైనా క్రీడాకారిణి లీ టింగ్‌జీ (16) రెండో స్థానం సాధించింది.



# ఫైనల్లో అల్కరాస్ సినర్

**రఫెల్ నాదల్ వారసుడు.. కార్లోస్ అల్కరాస్‌కు ఉన్న గుర్తింపు ఇది. తన ఆరాధ్య ఆటగాడి మాదిరే ఎర్రమట్టి కోర్టుల్లో అదరగొడుతున్న ఈ స్పెయిన్ కుర్రాడు.. వరుసగా రెండోసారి ఫ్రెంచ్ ఓపెన్లో ఫైనల్‌కు దూసుకొచ్చాడు.**

రఫెల్ నాదల్ వారసుడు.. కార్లోస్ అల్కరాస్‌కు ఉన్న గుర్తింపు ఇది. తన ఆరాధ్య ఆటగాడి మాదిరే ఎర్రమట్టి కోర్టుల్లో అదరగొడుతున్న ఈ స్పెయిన్ కుర్రాడు.. వరుసగా రెండోసారి ఫ్రెంచ్ ఓపెన్లో ఫైనల్‌కు దూసుకొచ్చాడు. గతేడాది విజేతగా గెలిచిన 22 ఏళ్ల అల్కరాస్.. ఈసారి టైటిల్ నిలబెట్టుకునేందుకు అడుగు దూరంలో నిలిచాడు. ఫైనల్లో అతడు టాప్‌సీడ్ సినర్‌ను ఢీకొననున్నాడు.

**పారిస్:** అల్కరాస్‌కు, టైటిల్‌కు ఒక మ్యాచే అడ్డు. ఫ్రెంచ్ ఓపెన్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడుతున్న ఈ రెండో సీడ్.. అదే జోరుతో ఆఖరి పోరుకు వచ్చేశాడు. శుక్రవారం పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో అల్కరాస్ 46, 76 (73), 60, 20తో ఆధిక్యంలో ఉన్న సమయంలో ప్రత్యర్థి లొరెంజో ముసెటి (ఇటలీ) గాయంతో వైదొలిగాడు. ఈ మ్యాచ్‌లో తొలి సెట్లో ముసెటి నుంచి అల్కరాస్‌కు గట్టిపోటీ ఎదురైంది. తొమ్మిదో గేమ్‌లో అతడి సర్వీస్ బ్రేక్ చేసిన ఎనిమిదోసీడ్ ముసెటి 54తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అదే ఊపు కొనసాగించి తొలి సెట్ చేజిక్కించుకున్నాడు. ఆరంభ సెట్లో అల్కరాస్ 16 అనవసర తప్పిదాలు చేశాడు. మొదటి సెట్‌తో పోలిస్తే రెండో సెట్లో అల్కరాస్ మెరుగ్గా ఆడాడు. హోరాహోరీగా సాగిన ఈ సెట్ పదకొండో గేమ్‌లో ముసెటి సర్వీస్‌ను బ్రేక్ చేసిన అతడు 65తో ఆధిక్యంలోకి వెళ్లాడు. వెంటనే ముసెటి కూడా బ్రేక్ చేయడంతో సెట్ టైబ్రేకర్‌కు మళ్లింది. టైబ్రేకర్‌లో సర్వీసులతో అదరగొట్టిన అల్కరాస్..సెట్ గెలుచుకున్నాడు. ఇక అక్కడ నుంచి అల్కరాస్‌కు ఎదురులేకుండాపోయింది. మూడో సెట్లో ఈ స్పెయిన్ స్టార్ దూకుడు ముందు ముసెటి నిలవలేకపోయాడు. 16 నిమిషాల్లోనే 50తో ఆధిక్యంలోకి వెళ్లిన అల్కరాస్.. అదే దూడుకుతో అలవోకగా సెట్ నెగ్గి ఆధిక్యంలోకి వెళ్లాడు. నాలుగో సెట్లోనూ అల్కరాస్ అదే జోరు ప్రదర్శించాడు. అతడు 20తో ఆధిక్యంలోకి వెళ్లిన సమయంలో ముసెటి కాలి గాయంతో మ్యాచ్‌ను కొనసాగించలేకపోయాడు. అల్కరాస్‌తో కరచాలనం చేసి కోర్టు వీడాడు. ''తొలి రెండు సెట్లు చాలా పోటాపోటీగా సాగాయి. రెండో సెట్ గెలిచాక కాస్త కుదుటపడ్డా. మూడో సెట్లో దూకుడుగా ఆడి తేలిగ్గా నెగ్గా. ముసెటి మెరుగైన ఆటగాడు. గాయం నుంచి త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నా'' అని అల్కరాస్ చెప్పాడు.

ఆఖరిపోరుకు సినర్: రొలాండ్‌గారోస్‌లో టాప్‌సీడ్ యానెక్ సినర్‌కు ఎదురులేదు. దూకుడైన ఆటతో అతడు తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్లో ఫైనల్‌కు దూసుకెళ్లాడు. సెమీస్‌లో అతడు 64, 75, 76(73)తో మాజీ ఛాంపియన్, ఆరోసీడ్ జకోవిచ్‌ను ఓడించాడు. సినర్ అటాకింగ్ గేమ్ ముందు నొవాక్ నిలవలేకపోయాడు. ఈ సీజన్లో గత నాలుగు మ్యాచ్‌ల్లోనూ సినర్ చేతిలో ఈ సెర్బియా స్టార్ ఓడిపోయాడు.

# 'అతడొక సూపర్ స్టార్.. గిల్ స్థానంలో బ్యాటింగ్‌కు పంపండి'



తమిళనాడు యువ సంచలనం సాయిసుదర్శన్ టీమిండియా తరపున టెస్టు అరంగేట్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగే తొలి టెస్టులో సుదర్శన్ డెబ్యూ చేయడం దాదాపు ఖాయమైంది. భారత జట్టుతో పాటు లండన్‌కు చేరుకున్న సుదర్శన్ తన ప్రాక్టీస్‌ను మొదలుపెట్టాడు. వన్డే, టీ20ల్లో తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగపరుచుకున్న సుదర్శన్.. ఇప్పుడు వైట్‌బాల్ జెర్సీలో భారత తరపున సత్తాచాటాలని భావిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సుదర్శన్‌పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖల్ క్లార్క్ ప్రశంసల వర్షం కురిపించాడు. అతడొక అద్భుతమైన ఆటగాడని, మూడో స్థానంలో బ్యాటింగ్‌కు పంపాలని క్లార్క్ సూచించాడు.కాగా విరాట్ కోహ్లి రిటైర్మెంట్ ప్రకటించడంతోకొత్తకెప్టెన్ శుబ్‌మన్‌గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చే అవకాశముంది. దీంతో గిల్ స్థానంలో సుదర్శన్ బ్యాటింగ్‌కు రావాలని క్లార్క్‌తో పాటు పలు మాజీలు సైతం అభిప్రాయపడుతున్నారు."సాయిసుదర్శన్ ఒక సూపర్ స్టార్. అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అతడు ఎటువంటి రిస్క్ తీసుకోకుండా షాట్లు ఆడగలడు. టెస్టు క్రికెట్‌లో అతడు నంబర్ త్రీ స్థానానికి సరిగ్గా సరిపోతాడు. అదే వన్డే, టీ20ల్లో అయితే ఓపెనర్‌గా అతడు ఇన్నింగ్స్‌ను ప్రారంభించాలని భావిస్తున్నాను. సుదర్శన్ భారత టెస్టు సెటప్‌లో భాగంగా ఉన్నాడు. కాబట్టి అతడికి ఇంగ్లండ్‌పై గడ్డపై అరంగేట్రం చేసే అవకాశం లభిస్తుంది" అని క్లార్క్ బియాండ్23 క్రికెట్ పాడ్‌కాస్ట్‌లో క్లార్క్ పేర్కొన్నాడు.

# అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తాచాటిన జ్యోతి..




తైవాన్ ఓపెన్‌లో బంగారు పతకం కైవసం అంతర్జాతీయ వేదికపై తెలుగమ్మాయి, భారత స్టార్ అథ్లెట్ జ్యోతి యర్రాజి సంచలన ప్రదర్శన కొనసాగుతోంది. ఇటీవలే ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన జ్యోతి తాజాగా తైవాన్ ఓపెన్ అథ్లెటిక్స్‌లోనూ అదరగొట్టింది. శనివారం జరిగిన మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో బంగారు పతకం గెలిచింది. 12.99 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని విజేతగా నిలిచింది. జ్యోతి ఆరంభంలో కాస్త వెనుకబడింది. ఫైనల్ హార్డిల్స్‌కు ముందు ఆమె టాప్2లో కూడా లేదు. కానీ, చివరి సెకన్లలో మెరుపు వేగంతో దూసుకొచ్చి స్వర్ణం కైవసం చేసుకుంది. ఈ ప్రదర్శనతో జ్యోతి వరల్డ్ ర్యాంకింగ్స్ మెరుగుపడటంతోపాటు వరల్డ్ చాంపియన్‌షిప్ అవకాశాలు కూడా మెరుగుపడతాయి. ఈ టోర్నీలో జ్యోతితోపాటు ఇతర అథ్లెట్లు కూడా సత్తాచాటారు. మహిళల 1,500 మీటర్ల ఈవెంట్‌లో పూజ(4:11.65) విజేతగా నిలిచింది. పురుషుల ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ కూడా స్వర్ణం సాధించాడు. మూడో ప్రయత్నంలో 16.21 మీటర్ల ప్రదర్శన చేసి అగ్రస్థానంలో నిలిచాడు. పురుషుల 110 మీటర్ల హార్డిల్స్‌లో తేజస్ షిర్సే 13.52 సెకన్ల సీజన్ బెస్ట్ ప్రదర్శన చేసి గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే, 4x100 మీటర్ల మహిళల రిలే ఈవెంట్‌లో తెలంగాణ అమ్మాయి నిత్య గంధె బృందం బంగారు పతకం సాధించింది. నిత్య, సుదీక్ష, అభినయ రాజరాజన్, స్నేహలతో కూడిన భారత మహిళల రిలే జట్టు 44.07 సెకన్లలో రేసును ముగించి విజేతగా నిలిచింది. అలాగే, ఈ ప్రదర్శనతో కొత్త చాంపియన్‌షిప్ రికార్డు కూడా నెలకొల్పింది. మరోవైపు, పురుషుల 4x100 మీటర్ల ఈవెంట్‌లో గురిందర్‌వీర్ సింగ్, అనిమీశ్ కుజుర్, మణికంఠ, అమ్లాన్ బోర్గోహైన్‌లతో కూడిన భారత జట్టు 38.75 సెకన్లతో విజేతగా నిలిచింది. దీంతో శనివారం ఒక్క రోజే భారత్ ఖాతాలో ఆరు బంగారు పతకాలు చేరాయి. ఆదివారం కూడా పలు ఈవెంట్లు జరగనున్నాయి.

# పుజారాను ఎలా ఔట్ చేయాలని ఆలోచించేవాళ్లం

**చెతేశ్వర్ పుజారాను ఎలా ఔట్ చేయాలి? జూనియర్ క్రికెట్లో తనతో సహా ముంబయి జట్టు సహచరులందరికీ అంతుచిక్కని ప్రశ్న ఇదేనంటూ గతాన్ని గుర్తుచేసుకున్నాడు భారత వన్డే జట్టు సారథి రోహిత్‌శర్మ.**

**ముంబయి:** చెతేశ్వర్ పుజారాను ఎలా ఔట్ చేయాలి? జూనియర్ క్రికెట్లో తనతో సహా ముంబయి జట్టు సహచరులందరికీ అంతుచిక్కని ప్రశ్న ఇదేనంటూ గతాన్ని గుర్తుచేసుకున్నాడు భారత వన్డే జట్టు సారథి రోహిత్‌శర్మ. అప్పట్లో సౌరాష్ట్ర బ్యాటర్ పుజారా రెండు, మూడు రోజులు నిరంతరాయంగా బ్యాటింగ్ చేస్తూ తమను మట్టికరిపిస్తుండటమే ఇందుకు కారణమని తెలిపాడు. పుజారా భార్య పూజ రాసిన 'ది డైరీ ఆఫ్ ఎ క్రికెటర్స్ వైఫ్' పుస్తకాన్ని రోహిత్ ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ.. ''నాకు ఇప్పటికీ గుర్తుంది. పుజారాను ఎలా ఔట్ చేయాలనే విషయం చుట్టూనే జట్టు సమావేశాలు జరిగేవి. అతడిని ఔట్ చేయక పోతే బహుశా మేం మ్యాచ్‌ను కోల్పోయినట్లే. నాకు 14 ఏళ్ల వయసు ఉన్నప్పుడు అనుకుంటా. ఉదయం మైదానానికి వెళ్లి సాయంత్రం తిరిగొచ్చేసరికి ఎండకు నా ముఖం రంగు మారిపోయేది. పుజారా రోజంతా బ్యాటింగ్ చేసేవాడు. మేం 2, 3 రోజులు ఎండలో ఫీల్డింగ్ చేసేవాళ్లం. 'నువ్వు ఇంటి నుంచి వెళ్లినప్పుడు బాగానే ఉంటావు. వారం, 10 రోజుల తర్వాత ఇంటికి తిరిగొచ్చినప్పుడు భిన్నంగా ఎందుకు ఉంటావు?' అని అమ్మ కొన్నిసార్లు నన్ను అడగడం ఇప్పటికీ గుర్తుంది. 'అమ్మా నేనేం చేయాలి? పుజారా అని ఒక బ్యాటరున్నాడు.. 2, 3 రోజులు బ్యాటింగ్ చేస్తాడు' అనేవాడిని. పుజారాపై నాకు కలిగిన మొదటి అభిప్రాయమది'' అని రోహిత్ వివరించాడు.

# చెలరేగిన బట్లర్, డాసన్.. తొలి టీ20 ఇంగ్లాండ్‌దే



వెస్టిండీస్‌పై వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌పై కన్నేసింది. తొలి టీ20లో నెగ్గి ఆ దిశగా అడుగేసింది. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన తొలి టీ20లో ఇంగ్లాండ్ 21 పరుగుల తేడాతో విండీస్‌ను చిత్తు చేసింది. జోస్ బట్లర్(96) బ్యాటుతో రెచ్చిపోగా.. లియామ్ డాసన్(4/20) బంతితో విజృంభించడంతో ఇంగ్లాండ్ అలవోకగా విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 రన్స్ చేసింది.బట్లర్ 59 బంతుల్లో 96 రన్స్ చేసి తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. మిగతా వారు పెద్దగా ఆకట్టుకోకపోగా బట్లర్ మెరుపులతో ఇంగ్లాండ్.. విండీస్ ముందు 189 పరుగుల లక్ష్యం పెట్టింది. ఇక, ఛేదనలో విండీస్ 167/9 స్కోరుకే పరిమితమైంది. ఎవిన్ లెవిస్(39) పర్వాలేదనిపించగా.. మిగతా వారు నిరాశపరిచారు. లియామ్ డాసన్ నాలుగు వికెట్లు తీసి కరేబియన్ జట్టు పతనాన్ని శాసించాడు. ఈ విజయంతో మూడు టీ20ల సిరీస్‌లో ఇంగ్లాండ్ 10తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆదివారం రెండో టీ20 జరగనుంది.